



JANAMGONTHU TELUGU DAILY

# జనంగొంతు

Online:- https://janamgonthu.in
"https://epaper.janamgonthu.in

తెలుగు దినపత్రిక



**కావలెను**

జనం గొంతు

తెలుగు దిన పత్రికకు
భ్యూరో ఇన్-చార్జ్, స్టాఫ్ రిపోర్టర్
మండలాల వారిగా
విలేఖరులు కావలెను

సంప్రదించు: 9542226669



కరీంనగర్ సంపుటి : 10 సంచిక : 290 శనివారం 25-07-2026 4 పేజీలు వెల 2/-


## ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యం : మంత్రి అడ్లూరి



(హైదరాబాద్)

ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సరూర్‌నగర్‌లోని విక్టోరియా మెమోరియల్ హోమ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఇంటర్‌కు అప్‌గ్రేడ్ చేస్తామని తెలిపారు. విక్టోరియా మెమోరియల్ హోమ్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్ అండ్ అమెనిటీస్ డిస్ట్రిబ్యూషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు, అవసరమైన అమెనిటీస్‌ను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.

సరూర్‌నగర్‌లోని విక్టోరియా మెమోరియల్ హోమ్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణిస్తున్నారని అభినందించారు. అండర్-16 విభాగంలో ఖేలో ఇండియా, స్కూల్ గేమ్స్ పోటీల్లో జాతీయ, రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఈశ్వరమ్మ యాదవ్, పున్న గణేశ్ నేత, బుడ్డ సత్యనారాయణ, చిలుక ఉపేందర్ రెడ్డి, కందికంటి శ్రీధర్ గౌడ్, స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీపార్వతి, వైస్ ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, స్కూల్ సెక్రటరీ సాల్మాబాను తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లు : సీఎం రేవంత్ రెడ్డి

(హైదరాబాద్)

క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వివిధ శాఖలకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న స్థలాలను గుర్తించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో గుర్తించిన స్థలాల వివరాలను అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించి ఇప్పటికే గుర్తించిన నిరుపయోగ స్థలాలను తీసుకుని, వేరేచోట సంబంధిత శాఖలకు స్థలాన్ని కేటాయించాలని సీఎం ఆదేశించారు.

జనావాసాలకు దూరంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తే.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. అలా కాకుండా పని ప్రదేశాలకు దగ్గరగా, జనావాసాల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేలా చూడాలన్నారు. దీని వల్ల నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారని తెలిపారు. క్యూర్ ఏరియాలో పలు నియోజకవర్గాల పరిధిలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో ఫ్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో నిర్మించనున్నారు. దీని నిర్మాణానికి దాదాపు 11 లక్షల రూపాయల ఖర్చవుతుండగా.. ప్రభుత్వం ఇందులో 5 లక్షల రూపాయల భారీ సబ్సిడీని అందిస్తోంది. మిగిలిన 6 లక్షల రూపాయలను లబ్ధిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. ల్యాండ్ కాస్ట్‌ను మాత్రం పూర్తిగా ప్రభుత్వమే భరిస్తోంది..



తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7 వేల 680 ఫ్లాట్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాజేంద్ర నగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజ్‌గిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్ నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ప్రభుత్వం తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించనుంది. సంబంధిత నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, డీజీపీ సీవీ ఆనంద్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు ఎన్.శ్రీధర్, వి.శేషాద్రి, రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హౌజింగ్ స్పెషల్ సెక్రెటరీ వీపీ గౌతమ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మోడీకి ప్రత్యామ్నాయంగా రాహుల్ గాంధీ అవతరిస్తున్నారు

### రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



(హైదరాబాద్)

దేశ రాజకీయాలు కీలక మలుపు తిరుగుతున్నాయని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువత ఆకాంక్షలను అర్థం చేసుకోవడంలో, వారి సమస్యలకు పరిష్కారాలు చూపడంలో పూర్తిగా విఫలమైందని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఓ ప్రకటన విడుదల చేశారు. పెరుగుతున్న నిరుద్యోగం, వరుసగా జరుగుతున్న పరీక్షల పేపర్ లీకులు, విద్యార్థుల భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితి, అవకాశాల కొరత ఇవన్నీ దేశ యువతలో తీవ్ర నిరాశను కలిగించాయన్నారు. ఈ పరిస్థితుల్లో యువతతో బీజేపీ ప్రభుత్వానికి పెరుగుతున్న దూరం దేశవ్యాప్తంగా స్పష్టంగా కనిపిస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. యువత, విద్యార్థులు తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేపడితే, వారి ఆవేదనను వినాల్సిన కేంద్ర ప్రభుత్వం వారిపై అణచివేతకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని ఆయన విమర్శించారు.

ప్రశ్నించే గొంతులను అరెస్టులతో, బెదిరింపులతో అణచివేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, భారత రాజ్యాంగ విలువలకు పూర్తిగా విరుద్ధమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ యువతకు అండగా నిలుస్తూ అసాధారణ నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారని, విద్యార్థుల సమస్యలను తన సమస్యలుగా భావించి వారి తరఫున నిర్భయంగా గళమెత్తడం, రాజ్యాంగాన్ని కాపాడేందుకు, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు రాజీపడని పోరాటం చేయడం ఆయన నాయకత్వంలోని గొప్పతనమని ఆయన కొనియాడారు. రాహుల్ గాంధీ రాజకీయాలు విద్వేషం, విభజనలపై కాదని, ప్రేమ, న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువలపై ఆధారపడి ఉన్నాయన్నారు. దేశ యువత, మేధావులు, మధ్యతరగతి, సామాన్య ప్రజల్లో ఆయన పట్ల విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోందని, ఆయన కేవలం ప్రతిపక్ష నాయకుడిగానే కాకుండా, దేశానికి ప్రత్యామ్నాయ నాయకునిగా అవతరిస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, యువత ఉపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తోందన్నారు. దేశ యువత భయపడవద్దని, మీ హక్కుల కోసం, భవిష్యత్తు కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు సాగండని ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపు ఇచ్చారు. యువత ఆకాంక్షలకు ప్రతిబింబంగా, ప్రజాస్వామ్య భారత నిర్మాణానికి నాయకత్వం వహించే ప్రత్యామ్నాయ నాయకునిగా రాహుల్ గాంధీ ఎదుగుతున్నారని, ఈ మార్పును దేశ ప్రజలు హర్షిస్తున్నారని, రానున్న రోజుల్లో ఈ విశ్వాసం మరింత బలపడుతుందని తనకు పూర్తి నమ్మకం ఉందన్నారు.

## నీట్ ఆన్‌లైన్ టెస్ట్ కోసం ఏం చేస్తున్నారు.. ఎన్టీఏ, కేంద్రానికి సుప్రీం ప్రశ్నలు..

(ఢిల్లీ)

నీట్ పరీక్ష చుట్టూ చోటుచేసుకున్న తప్పిదాలకు కేంద్ర ప్రభుత్వం ఇకనైనా ముగింపు పలకాలని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఇలాంటి ఘటనలు ఇక మీదట కొనసాగకూడదని పేర్కొంది. నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా కేంద్రం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ)కి కీలక ఆదేశాలు జారీ చేసింది. పేపర్ లీక్ తర్వాత చేపట్టిన సంస్కరణలపై అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. "పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కేంద్రం చేపట్టిన చర్యలను మేం దగ్గర్నుంచి సమీక్షించాలనుకుంటున్నాం. భవిష్యత్తులో నీట్ పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని చెప్పారు. మరి అందుకోసం మీరు ఎలాంటి మార్పులు చేస్తున్నారు. సైబర్ సెక్యూరిటీ, డేటా భద్రత కోసం పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నారా? ఇవన్నీ మేం తెలుసుకోవాలనుకుంటున్నాం. ఈ సంస్కరణలకు సంబంధించి వివరణాత్మక అఫిడవిట్లు దాఖలు చేయండి" అని సుప్రీంకోర్టు ఆదేశించింది.

దీనికి కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ.. "విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్రం ఎంతదూరమైనా వెళ్తుంది. ఇప్పటికే



ఇందుకోసం అనేక చర్యలు చేపట్టాం. ఆ వివరాలను సమగ్రంగా న్యాయస్థానానికి అందిస్తాం. అయితే, దానికోసం కొంత గడువు కల్పించాలి" అని ధర్మాసనాన్ని కోరారు. దీనికి న్యాయస్థానం అంగీకరించింది. ఈ కేసు తదుపరి విచారణను జులై 27కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. అప్పటిలోగా కేంద్రం, ఎన్టీఏ తమ అఫిడవిట్లు దాఖలు చేయాలని స్పష్టం చేసింది.

## జాతీయ హోదా ఇవ్వలేం.. కేంద్రం ప్రకటన..



(హైదరాబాద్)

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ ప్రాజెక్టు హోదా కల్పించే అంశంపై కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో మరోసారి కీలక ప్రకటన చేసింది. ప్రస్తుతం దేశంలో ఏ ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని స్పష్టం చేసింది. అలాగే పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ను సమగ్ర ప్రణాళికతో తిరిగి సమర్పించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వానికి తిరిగి పంపినట్లు వెల్లడించింది. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అడిగిన ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించేందుకు కేంద్రం అనుసరిస్తున్న ప్రమాణాల గురించి, పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనల గురించి, అలాగే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించే అంశంపై కేంద్రం స్పందించింది.

కేంద్రం సమాధానం ప్రకారం.. ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వడానికి నిర్దిష్ట మార్గదర్శకాలు అమల్లో ఉన్నాయని తెలిపింది. అంతర్రాష్ట్ర లేదా అంతర్జాతీయ జల అంశాలకు సంబంధించినవి, జాతీయ ప్రాధాన్యత కలిగినవి లేదా గణనీయమైన సాగునీటి సామర్థ్యాన్ని సృష్టించే ప్రాజెక్టులకే ఈ హోదా కల్పిస్తారని పేర్కొంది. అయితే.. ప్రస్తుతం అలాంటి హోదా కోసం ఏ ప్రాజెక్టు కూడా కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని స్పష్టం చేసింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన డీపీఆర్ కేంద్ర జల సంఘానికి అందిందని కేంద్రం తెలిపింది. అయితేజజ ప్రాజెక్టు ద్వారా లక్ష్యంగా పెట్టుకున్న ప్రయోజనాలు పూర్తిస్థాయిలో ఎలా సాధిస్తారో వివరిస్తూ సమగ్ర ప్రణాళికను రూపొందించాలని సూచిస్తూ డీపీఆర్‌ను తెలంగాణ ప్రభుత్వానికి తిరిగి పంపినట్లు పేర్కొంది. అదేవిధంగా.. ప్రధాన, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల సాంకేతిక పరిశీలన కేంద్ర జల సంఘం రూపొందించిన 2017 మార్గదర్శకాల ప్రకారమే జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కరువు నివారణ, తాగునీటి భద్రత, సాగునీటి విస్తరణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని అర్హత కలిగిన ప్రాజెక్టులను ఆయా నిబంధనల ప్రకారం పరిశీలిస్తామని పేర్కొంది.

## అమెరికాపై 9/11 తరహా దాడులు.. ఇరాన్ తీవ్ర హెచ్చరికలు..

(ఢిల్లీ)

పశ్చిమాసియాలో పరిస్థితులు మరింతగా దిగజారాయి. అమెరికా-ఇరాన్ పరస్పర దాడులు, ప్రకటనలతో ఘర్షణలు తీవ్రరూపం దాల్చాయి. హర్మూజ్ జలసంధిలో ఇరాన్ ఇకనుంచి ఏదైనా నౌకపై దాడి చేసినప్పుడల్లా ఆ దేశంలోని ఓ వంతెన లేదా విద్యుత్ కేంద్రంపై బాంబులేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. వాటికి ఐఆర్‌జీసీ నుంచి తీవ్ర స్పందన వచ్చింది. అమెరికాపై 9/11 తరహా దాడి చేస్తామని బెదిరించింది. ఘర్షణలు ఇలాగే కొనసాగితే ఆ దేశం జాతీయ సంతాప దినాలు చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరికలు చేసింది. ఈ మేరకు ఇరాన్ ప్రభుత్వ అనుబంధ మీడియా సంస్థ తస్నిమ్ పేర్కొంది.

వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై ఉగ్రవాదుల దాడి అమెరికా చరిత్రలో అత్యంత విషాదకర ఘటనగా మిగిలిపోయింది. సెప్టెంబరు 11, 2001న 4 విమానాలను అల్‌ఖైదా ఉగ్రవాదులు హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. 19 మంది ఉగ్రవాదులు నాలుగు జట్లుగా విడిపోయి 'ట్విన్ టవర్స్'గా పిలుచుకునే ప్రపంచ వాణిజ్య సంస్థ భవంతులపై దాడులకు పాల్పడ్డారు. ఈ మారణహోమంలో మొత్తం 2,996 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 25 వేల మంది పౌరులు క్షతగాత్రులయ్యారు. అప్పుడు అమెరికా జాతీయ సంతాప దినాలు ప్రకటించింది. ఆ విషయాన్ని ప్రస్తావిస్తూనే ఇరాన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

**మేం చమురు అమ్మకపోతే.. ఇంకెవరు అమ్ముకోలేరు: ఇరాన్..** అమెరికా బలగాలు హర్మూజ్‌కు దూరంగా ఉంటేనే ఆ జలసంధి భద్రంగా ఉంటుందని ఇరాన్ స్పీకర్ మహమ్మద్ ఘాలిబఫ్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. తాము



చమురు అమ్మకపోతే.. ఇంకెవరూ అమ్మలేరని వ్యాఖ్యానించారు. హర్మూజ్‌లో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులు చేయడంతో పశ్చిమాసియాలో మరోసారి మొదలైన ఘర్షణలు.. 12 రోజులుగా కొనసాగుతున్నాయి. టెహ్రాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీసేలా దాడులు చేశామని యూఎస్ సెంట్రల్ కమాండ్ తాజాగా ప్రకటించింది.

**సౌదీ చమురు ట్యాంకర్లపై దాడి చేశాం : హూతీలు..** ఎర్ర సముద్రానికి గేట్‌వే వంటి బాబ్ ఎల్-మాండెబ్ జలసంధిని మూసివేస్తున్నట్లు యెమెన్‌లోని హూతీ తిరుగుబాటుదారులు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. సౌదీ అరేబియా నౌకల రాకపోకలను అడ్డుకుంటామని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సౌదీకి చెందిన రెండు చమురు ట్యాంకర్లపై దాడులు చేశామని తాజాగా ప్రకటించారు.



# జీవన్ రెడ్డికి వినతి పత్రం అందజేత..

**జగిత్యాల**

జిల్లా కేంద్రంలో జీవన్ రెడ్డి నివాసంలో ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగస్తులు మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధానంగా ప్రభుత్వం అమలుచే తలపెట్టిన ఉచిత రవాణా సౌకర్యం ఏ విధమైన సంక్షేమ కార్యక్రమమైన అది ప్రభుత్వ ఉద్యోగస్తులు ఈ ఉచిత రవాణా సౌకర్యం సంబంధించి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన కార్మికులు ప్రధానంగా బాధ్యత నిర్వహిస్తున్నారని అన్నారు. అటువంటి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందినటువంటి కార్మికులు డ్రైవర్స్ కండక్టర్స్ సపోర్టింగ్ స్టాఫ్ ఎవరైనా కానీ వారు గతంలో సర్వీస్ అంతా రోడ్డు రవాణా సంస్థ బలోపేతానికి సేవలు అందించారు.. వారి విశ్రాంతి జీవితం పదవి విరమణ పొందిన తదుపరి వారికి లభించాల్సినటువంటి ఫంక్షన్స్ బెనిఫిట్స్ పిఆర్సి పెరుగుదల కానీ డిఏల పెరుగుదలకు ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరం అన్నారు.

# వర్షాలు పడాలని వాసవి మాత, వారాహి దేవి అమ్మవార్లకు జలాభిషేకం..



**పెద్దపల్లి**

వర్షాలు సమృద్ధిగా కురవాలని... ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ వాసవి మాత దేవాలయం లో వారాహి మాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వాసవి మాత అమ్మవారికి... వారాహి మాత అమ్మవారికి వాసవి మాత దేవాలయం భక్తబృందం... ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఇందులో పెద్ద ఎత్తున పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, భక్తులు అమ్మవార్ల కు జలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవాలని, రైతులతోపాటు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవార్లను వేడుకుంటూ ఈ జలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమం లో వాసవి మాత దేవాలయం భక్త బృందం, ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, అర్చకులు వల్లకొండ మఠం మహేష్ రజిత దంపతులు ప్రత్యేక పూజలు చేసి, అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

# గీతా కార్మికుల పాలిట శ్రీరామ రక్ష కాటమయ్య రక్షణ కిట్లు

**జగిత్యాల**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కొనాపూర్ గ్రామంలో ఎల్లమ్మ ఆలయం దగ్గర పెంబట్ల ,కొనాపూర్, పోచంపేట, అర్పపల్లి, గ్రామాలకు చెందిన గీతా కార్మికులకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో 100శాతం సబ్సిడీతో 105 కాటమయ్య రక్షణ కిట్ల ను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో సర్పంచులు సొల్లు సురేందర్,కొలపాక రాధ రాజు, పాక్స్ చైర్మెన్ నరసింహ రెడ్డి,ఉప సర్పంచ్ మైదం ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, శేఖర్ గౌడ్,బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, ఎక్సైజ్ సూపరిండెంట్ తిరుపతి, ఎమ్మార్వో. వహీద్,ఎంపీడీవో నీరజ,ఎంపీ ఓ.సలీం,గౌడ సంఘం అధ్యక్షుడు గంగాధర్ గౌడ్,అరవింద్ గౌడ్,అర్జున్,శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగ అభివృద్ధి, ఉపాధి అవకాశాలపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**వరంగల్**

వరంగల్ జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగ అభివృద్ధి, ఉపాధి అవకాశాల సృష్టిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ లో ప్రశ్నిం చారు. జిల్లాలో కేంద్ర పథకాల అమలు, వాటి ఫలితాలపై కేంద్ర ప్రభుత్వంన్ని వివరాలు కోరారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ లిఖితపూర్వక సమా ధానం ఇచ్చారు. గత మూడేళ్ల లో ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (పీఎంఎఫ్ ఎమ్ఈ) పథకం కింద వరంగల్ జిల్లాలో 147 ప్రాజెక్టులు మంజూరయ్యాయని కేంద్రం వెల్లడించింది. ప్రస్తుతం 171 యూనిట్లు కార్యకలాపాలు నిర్వహిస్తుండగా, వీటి ద్వారా రూ.18.91 కోట్ల పెట్టుబడులు సమకూరాయి. రూ.4.15 కోట్ల సబ్సిడీ మంజూరై 549 మందికి ఉపాధి లభించినట్లు తెలిపింది.

ఈ అంశంపై స్పందించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వ్యవసా యాధారిత జిల్లాగా ఉన్న వరంగల్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగ విస్తరణ రైతులు, యువతకు ఎంతో ప్రయోజన కరమని పేర్కొన్నారు. పంట అనంతర నష్టాల నివారణ, వ్యవసాయ ఉత్పత్తులకు విలువ, గ్రామీణ ఉపాధి పెంపు లక్ష్యాలతో కేంద్ర



పథకాలను మరింత సమర్థంగా వినియోగిం చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ జిల్లాలో మరిన్ని ప్రాసెసింగ్ యూనిట్లు, నిల్వ కేంద్రాలు, విలువ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటుకు కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు. వరంగల్ రైతాంగానికి మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# కుటుంబ నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఒయాసిస్ ఫెర్టిలిటీ జనని డైలాగ్స్ తొలి ఎడిషన్ను నిర్వహించాం..

## ఒయాసిస్ ఫెర్టిలిటీ రీజినల్ మెడికల్ హెడ్ డాక్టర్ జలగం కావ్యరావు




**హనుమకొండ**

సంతానోత్పత్తి ఆరోగ్యం, ముందస్తు అవగాహన, సమాచారంతో కూడిన కుటుంబ నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఒయాసిస్ ఫెర్టిలిటీ 'జననీ డెలాగ్స్' తొలి ఎడిషన్ న్ను హన్మకొండలో నిర్వహించి నారు."ది పేరెంట్స్ పారడాక్స్. బిల్డింగ్ ఎ ఫ్యామిలీ ఫ్రెండ్లీ ఇండియా' అనే అంశంతో హన్మకొండలో నిర్వహించిన ఈ వేదికలో ప్రజారోగ్యం, ప్రభుత్వ వ్యవస్థ, సైకాలజీ, శిశు సంక్షేమం, కార్పొరేట్ మానవ వనరుల నిర్వహణ, సంతానోత్పత్తి వైద్యం వంటి రంగాలకు చెందిన నిపుణులు పాల్గొన్నారు. కుటుంబాలకు అనుకూలమైన భారతదేశాన్ని నిర్మించాలంటే ఏమి చేయాలి? అనే దేశవ్యాప్తంగా ప్రాధాన్యం సంతరించుకుంటున్న ప్రశ్నపై వారు విస్తృతంగా చర్చించారు.

సంతానం లేని సమస్యలకు అనేక కారకాలను నివారించవచ్చున్నది గమనార్హం. మారుతున్న జీవిత ఆంక్షలకు. మారకుండా ఉన్నారు జీవ సంబంధ వాస్తవాలకు మధ్య పెరుగుతున్న అంతరం - పేరెంట్ హృడ్ పారాడ్రిక్స్

(తల్లిదండ్రులు కావాలనే ఆకాంక్షి - వాస్తవాల మధ్య వైరుధ్యం)తల్లిదండ్రులు కావడానికి అయ్యే ఆర్థిక వ్యాయం గురించి ఈ చర్చా వేదికలో విస్తీతంగా

చర్చించారు. సంతానాన్ని పెంచేందుకు అయ్యే ఖర్చు,ఆర్థిక ప్రణాళిక ప్రభుత్వ సహాయక విధానాలను వ్యక్తిగత భారంగా కాకుండా కుటుంబ నిర్మాణానికి అవసరమైన కీలక తోడ్పాటుగా పరిగణించాలని వక్తలు అభిప్రాయపడ్డారు. పిల్లల పెంపకంలో తండ్రుల పాత్రను మరింత అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని పిలుపునిచ్చింది. సభను ఉద్దేశించి ఒయాసిస్ పెర్టిలిటీ సహ వ్యవస్థాపకాలు. మెడికల్ డైరెక్టర్ దుర్గా జి.రావు

మాట్లాడుతూ...భారతదేశంలో కుటుంబ నిర్మాణ కోసం ప్రణాళిక చేసుకోవడం క్రమంగా కష్టతరం అవుతుంది. దీనికి ప్రజల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవాలనే ఆసక్తి తగ్గిపోవటం కారణం కాదు. సంతానోత్పత్తికి సంబంధించిన జీవ సంబంధిత కాల పరిమితి. పిల్లల పెంపకానికి అయ్యే ఆర్థిక వ్యాయం. ఆధునిక ఉద్యోగ జీవితంలోని ఒత్తిళ్లు పరస్పరం భిన్న దశల్లో ప్రభావం చూపుతుండటమే ప్రధాన కారణం. ఒయాసిస్ అకాడమీ 250 మందికి పైగా క్లినిషయ న్లకు మరియు 200 మందికి పైగా ఎంబ్రియాలజిస్టు లకు శిక్షణ ఇవ్వడంలో సహ పడింది. అలాగే ముఖ్యంగా టైర 2 మరియు టైర్ 3 ప్రాంతాలలో తమ ప్రత్యేక శిక్షణను గణనీయంగా విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఒయాసిస్ ఫెర్టిలిటీ రీజినల్ మెడికల్ హెడ్ డాక్టర్ జలగం కావ్య రావు మాట్లాడుతూ...ప్రారంభ దశలోనే సంతాన సాఫల్యంపై అవగాహన పెంచుకోవడం. అలాగే సరైన పద్ధతిలో ప్రత్యుత్పత్తికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవటం ఎంతో ముఖ్యమో.."ది పేరెంట్ హుడ్ పారా డాక్స్" స్పష్టం చేస్తుంది. కుటుంబ ఆంక్షలను సమ తుల్యం చేసుకోవటం. కుటుంబ స్నేహ పూర్వక భారతదేశాన్ని నిర్మించడానికి సామూహిక నిబద్ధత అనే ఆరు మార్గదర్శక సూత్రాలు ఇందులో ఉన్నాయి. భారతదేశ వ్యాప్తంగా పునరుత్పత్తి ఆరోగ్యం మరియు కుటుంబ నిర్మాణంలో అవగాహన సేవలు లభ్యత మరియు స్తోమతను మెరుగుపరచడం లక్ష్యంగా విధానపరమైన భాగస్వామ్యం పరిశోధన బహుళ రంగాల సహకారం ద్వారా జనని డైలగ్స్ ను వార్షిక ప్రజా ప్రయోజన కార్యక్రమం ముందుకు తీసుకెళ్లడానికి ఓయాసిస్ ఫెసిలిటీ తమ నిబద్ధతను పునరుద్ద దాటించింది.

# బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాల పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ..

**శేరిలింగంపల్లి**

బీ.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. ఆర్ గారి 50 వ పుట్టిన రోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా ఈ రోజు ఉమ్మడి చందానగర్ డివిజన్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మాజీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి మరియు బొబ్బ చారిటబుల్ డైరెక్టర్,మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ముఖ్య అతిధులుగా 5 ప్రభుత్వం పాఠశాలలో ఎం.పి.పి ఉర్దూ మీడియం స్కూల్,వేముకుంట ఎం.పి.పి తెలుగు మీడియం స్కూల్,వేముకుంట,ఎం.పి.పి స్కూల్,వేమన వీకర్ సెక్షన్,ఎం.పి.పి స్కూల్,శివాజీ నగర్ బస్తి,ఎం.పి.పి స్కూల్ ఇందిరా నగర్ బస్తి,లలో మొదలగు పాఠశాలలో సుమారు 600 మంది విద్యార్థులకు సుమారు 5000 వేల నోట్ బుక్స్,600 పెన్సిల్ బాక్సులు (2పెన్నులు, పెన్సిల్, స్కేల్,షర్పనర్, రబ్బర్,) మొదలగు సుమారు 3 లక్షల విలువ గల విద్య సామగ్రిని బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థులకు బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ గారి 50వ పుట్టిన రోజు సందర్భంగా కానుకగా అందచేయడం జరిగినది. ఈ



కార్యక్రమంలో మల్లికార్జున్ శర్మ,రాజన్న,ఎం.డి సలీం,చందర్ రావు,నగేష్ రెడ్డి,ప్రమోద్,అంజి,శేఖర్, వంశీ రెడ్డి,రామా రావు,అనంత రెడ్డి,శభన,సునీత,శ్రీను, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ రమణారావుకు మంత్రి హోదా ప్రకటించడంతో సాయికిరణ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ..

**పెద్దపల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు మంత్రి హోదా ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి శివ పల్లి లోని ఎమ్మెల్యే విజయ రమణారావు ఇంటి వరకు దాదాపు 100 బైకులు 50 కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. విజయ రమణారావు ఇంటి ముందు భారీ టపాసులు పేల్చి విజయ రమణారావు ను కలిసి బాకం సాయికుమార్ విజయ రమణారావు కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు.






# ట్రినిటీలో ఫ్రెషర్స్ డే సందడి

## నూతన విద్యార్థులకు ఘన స్వాగతం..

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, పూర్వ విద్యార్థులకు సన్మానం

## జాతీయస్థాయి పోటీ పరీక్షలకు అర్హత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దడమే ట్రినిటీ లక్ష్యం

## ట్రినిటీ విద్యాసంస్థల అధినేత దాసరి మనోహర్ రెడ్డి




**(కరీంనగర్)**

ట్రినిటీ జూనియర్ కళాశాలలో 2026--28 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్‌లో కొత్తగా చేరిన విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, విద్యార్థులకు వేర్వేరు ప్రాంగణాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాశాల ఫౌండర్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల జిల్లా డిప్యూటీ కలెక్టర్, ట్రినిటీ పూర్వ విద్యార్థిని కన్నం హరిణి, గ్రూప్-1లో ప్రతిభ కనబర్చిన పూర్వ విద్యార్థులు బింగి కీర్తన, సందవేణి ప్రియాంక పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ 1984లో పెద్దపల్లిలో ప్రారంభమైన ట్రినిటీ విద్యాసంస్థలు నాణ్యమైన విద్యతో రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించాయని తెలిపారు. కరీంనగర్‌లో 1998లో ప్రారంభించిన కళాశాల ద్వారా వేలాది మంది విద్యార్థులు ఇంజినీరింగ్, మెడిసిన్, సివిల్స్, గ్రూప్స్, జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో విజయాలు సాధించారని చెప్పారు. విద్యార్థుల్లో విలువలతో కూడిన విద్యతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడమే తమ లక్ష్యమన్నారు. డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి మాట్లాడుతూ ట్రినిటీ కళాశాల తన జీవితానికి మలుపు తిప్పిందని, ఇక్కడ చదివిన క్రమశిక్షణ, అధ్యాపకుల మార్గదర్శకత్వమే తన విజయానికి పునాది అని పేర్కొన్నారు. గ్రూప్-1లో విజయం సాధించిన పూర్వ విద్యార్థులు సందవేణి ప్రియాంక, బింగి కీర్తన కూడా కళాశాల అందించిన శిక్షణ, అధ్యాపకుల ప్రోత్సాహమే తమ విజయానికి కారణమని తెలిపారు. కొత్తగా చేరిన విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రూప్స్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులు, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన ఇంటర్మీడియట్ విద్యార్థులు, నీట్, ఐఐటీ, ఎన్ఐటీ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో వివిధ బ్రాంచీల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టుపై కాంగ్రెస్ నిరసన..



**సిద్దిపేట**

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థులకు మద్దతుగా నిలిచిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం ఎదుట బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రశ్నించిన రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, రావుల నర్సయ్య, జెల్ల ప్రభాకర్, చెప్యాల శ్రీనివాస్, శానగొండ శరత్, గండికోట సురేష్, బోనగం రమేష్ కత్తి రమేష్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నిరసన నేపథ్యంలో శాంతిభద్రతల పర్యవేక్షణకు సిద్దిపేట రూరల్ సీఐ విద్యాసాగర్, బెజ్జంకి ఎస్సై తోట తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసుల నమోదులో ఆచితూచి వ్యవహరించాలి

## ఫిర్యాదులపై సమగ్ర విచారణ తర్వాతే కేసులు నమోదు చేయాలి.. తప్పుడు కేసులతో అమాయకులు మానసిక వేదనకు గురికాకుండా చూడాలి: సంధి తిరుపతిరెడ్డి

**(కరీంనగర్)**

ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం కింద కేసులు నమోదు చేసే విషయంలో జిల్లా పోలీసు యంత్రాంగం అత్యంత జాగ్రత్తగా, చట్టబద్ధంగా వ్యవహరించాలని రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి కోరారు. ఫిర్యాదు అందిన వెంటనే తొందరపడి కేసులు నమోదు చేయకుండా, వాస్తవాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే చట్టపరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈరోజు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, వ్యక్తిగత ఆధిపత్య పోరాటాలు, స్థానిక విభేదాల నేపథ్యంలో కొందరు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వ్యక్తులను పావులుగా ఉపయోగించుకుని కావాలనే వివాదాలు సృష్టించి అక్రమ కేసులు నమోదు చేయించే ఘటనలు చోటుచేసుకుంటున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని అన్నారు. ఇలాంటి ఫిర్యాదుల విషయంలో పోలీసులు అన్ని కోణాల్లో విచారణ జరిపి, వాస్తవాలు నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే కేసులు నమోదు చేయాలని సూచించారు.

తప్పుడు కేసుల కారణంగా అనేక మంది మానసిక వేదన, సామాజిక అవమానాన్ని ఎదుర్కొంటున్నారని, ఇలాంటి ఘటనల్లో చాలా వరకు వెలుగులోకి కూడా రావడం లేదని ఆయన పేర్కొన్నారు. రాత్రి సమయంలో జరిగిన వివాదాలపై అదే రాత్రి అత్యవసరంగా ఎక్స్‌ప్రెస్ ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవసరం ఏమిటో పోలీసు యంత్రాంగం ఒకసారి పునరాలోచించాలని అన్నారు.



రైతులు, వివిధ సామాజిక సంఘాల నాయకులు లేదా ఇతరులపై వచ్చే ఫిర్యాదుల విషయంలో కూడా పూర్తిస్థాయి విచారణ అనంతరమే కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. తొందరపాటు నిర్ణయాలతో అమాయకులు భయభ్రాంతులకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై ఉందన్నారు. ఇటీవల జరిగిన ఒక ఘటనలో తప్పుడు కేసు నమోదైందన్న ఆరోపణల నేపథ్యంలో ఓ వ్యక్తి మానసికంగా కుంగిపోయి ప్రాణాలు కోల్పోయిన విషయం బాధాకరమని పేర్కొంటూ, అలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు వ్యవస్థ మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సంధి తిరుపతిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

PRINTED, PUBLISHED AND OWNED BY NYALAKONDA ANIL RAO PRINTED AT BALAJI PRINTING PRESS 4-4-85, TILAK ROAD, KARIMNAGAR. PUBLISHED FROM H.NO. 1-5, NAGIREDDYPUR VILLAGE, GANGADHARA MANDAL, DIST KARIMNAGAR- TELANGANA EDITOR :NYALAKONDA ANIL RAO. janamgonthu@gmail.com. cell: 9542226669